S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM

NATIONAL SERVICE SCHEME UNIT-I (NSS)

# AWARENESS PROGRAM ON HIV/ AIDS ON 23.08.2025

NSS UNIT I&II Department of Social Work in association with The Good Lamp Organization Tadepalligudem jointly organized an Awareness program in our college on 23rd August 2025 at 3:00 pm The Principal Dr.P.Nirmala kuamri chaired the session Dr.D.S. Sukumar Project Director has addressed the gathering and aware the students on HIV AIDS.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ

గణపవరం : స్థానిక శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సి యూనిట్ వన్ అండ్ టూ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ మరియు గుడ్ లాంప్ ఆర్గనైజేషన్ తాడేపల్లిగూడెంల సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ లపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి అధ్యక్షులుగా వ్యవహరించిన ప్రిన్సిపల్ డా. పి. నిర్మల కుమారి గారు మాట్లాడుతూ ,విద్యార్థులు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి తెలుసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.స్వరూప రాణి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పేషంట్లకి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న ఉపశమన మార్గాలు గురించి విద్యార్థులకు తెలిపారు.

గుడ్ ల్యాంప్ ప్రాజెక్ట్ డైరక్టర్ డా.ఎస్.సుకుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడే హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలనీ ,ప్రభుత్వం వారికి అందించే సహాయ సహకారాలను వైద్యాన్ని గురించి కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు.

గుడ్ లాంప్ ప్రాజెక్ట్ మేనేజర్ మూర్తి గారుమాట్లాడుతూ HIV వ్యాపించే విధానాల్ని విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పిఓ డా.జి.వెంకటరమణ , సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ డా.జి వెంకట్రావు , డా.జి వి శారదా దేవి,

డా. సిహెచ్.అనూరాధ, పివి రమేష్ బాబు , రాణి దుర్గ , పిడి స్వాతి , శాంతి అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




INTENSIFIED IEC CAMPAIGN 2025
DEPARTMENT OF SOCIAL WORK
S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE
Ganapavaram


INTENSIFIED IEC CAMPAIGN 2025
DEPARTMENT OF SOCIAL WORK
S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE
Ganapavaram


DEPARTMENT OF SOCIAL WORK
S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE
Ganapavaram


DEPARTMENT OF SOCIAL WORK
S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE
Ganapavaram




DEPARTMENT OF SOCIAL WORK
S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE
GPS Map Camera
Google
Ganapavaram, Andhra Pradesh, India
Pf38+rcg S Ch V P M R Degree College, Ganapavaram, Andhra
Pradesh 534198, India
Lat 16.704651° Long 81.466375°
23/08/2025 03:01 PM GMT +05:30


GPS Map Camera
Google
Ganapavaram, Andhra Pradesh, India
Pf38+rcg S Ch V P M R Degree College, Ganapavaram, Andhra
Pradesh 534198, India
Lat 16.704726° Long 81.466418°
23/08/2025 03:02 PM GMT +05:30


DEPARTMENT OF SOCIAL WORK
S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE
Ganapavaram
GPS Map Camera
Google
Ganapavaram, Andhra Pradesh, India
Pf38+rcg S Ch V P M R Degree College, Ganapavaram, Andhra
Pradesh 534198, India
Lat 16.704683° Long 81.466409°
23/08/2025 03:05 PM GMT +05:30


GPS Map Camera
Google
Ganapavaram, Andhra Pradesh, India
Pf38+rcg S Ch V P M R Degree College, Ganapavaram, Andhra
Pradesh 534198, India
Lat 16.704707° Long 81.466413°
23/08/2025 03:06 PM GMT +05:30




ఏలూరు జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/d9yd9a

## గణపవరం: ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిర్మల కుమారి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఎయిడ్స్ గురించి తెలుసుకోవాలని వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత ఉండరాదని, సమాజంలో వారు కూడా మనలాంటి మనుషులేనని అన్నారు.

07:19 PM,23rd Aug 2025

# సాక్షి

## హెచ్‌ఐవీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




**గణపవరం డిగ్రీకాలేజిలో హెచ్ఐవిపై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకురాలు**

గణపవరం: అందరి సహకారంతో ఎయిడ్స్‌ని సమాజం నుంచి చాలావరకు తరిమికొట్టామని, మరింత కృషితో ఎయిడ్ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.నిర్మలకుమారి అన్నారు. శనివారం డిగ్రీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ -1, -2 ఆధ్వర్యంలో గుడ్‌ల్యాంప్ ఆర్గనైజేషన్ సహకారంతో ఎయిడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్మలకుమారి మాట్లాడుతూ హెచ్ఐవీపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం ఎయిడ్స్ నిర్మూలను తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రాజెక్టు మేనేజర్ మూర్తి మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాపించే విధానాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


24/08/2025 | Denduluru | Page : 11
Source : https://epaper.sakshi.com/

# ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన

**గణపవరం:**గణపవరం డిగ్రీ కాలేజీలో శనివారం ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి తెలుసుకోవాలన్నారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ కె.స్వరూపరాణి మాట్లాడుతూ ఎయిడ్స్ రోగులకు ప్రభుత్వం తీసుకుంటున్న ఉపశమన చర్యలను వివరించారు. గుడ్ లాంప్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సుకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్‌పై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ లాంప్ మేనేజర్ మూర్తి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఒ జి.వెంకటరమణ, జి.వెంకట్రావు, జివి శారదాదేవి, సిహెచ్ అనురాధ పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

## ఎయిడ్స్ పట్ల అవగాహన ఉండాలి

గణపవరం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు సమష్టిగా కృషి చేయాలని గణపవరం చింతలపాటి మూర్తిరాజు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మలకుమారి సూచించారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ గురించి విద్యార్థులు తెలుసుకోవాలని దాని నిర్మూలనకు అందరూ సహకరించాలన్నారు. గుడ్‌ల్యాంప్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కోసం తీసుకుంటున్న ఉపశమన మార్గాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి జి.వెంకటరమణ, పాల్గొన్నారు.

24/08/2025 | West Godavari District | Page : 8
Source : https://epaper.andhrajyothy.com